6వ పాఠం మే 1-7

# అబ్రహాము యొక్క సంతానము

సబ్బాతు మధ్యాహ్నము మే 1

**ఈ వారమునకు చదువ వలసిన వచనములు : యెహెజ్కేలు 16:8; ద్వితి 28:1,15; యిర్మీయా 11:8; ఆది 6:5; యోహాను 10:27,28; గలతీ 3:26-29; రోమా 4:16,17.**

**కంఠతవచనం: "అయితే మీరు చీకటిలో నుండి ఆశ్చర్యకరమైన తన వెలుగులోనికి మిమ్మును పిలిచిన వాని గుణాతిశయములను ప్రచురము చేయునిమిత్తము, ఏర్పరచబడిన వంశమును, రాజులైన యాజక సమూహమును, పరిశుద్ధ జనమును, దేవుని సొత్తయిన ప్రజలునైయున్నారు" (1పేతురు 2:9).**

"ఒక చిన్న పట్టణములోని బంగారు వస్తువుల దుకాణము కిటికిలో అమర్చిన గడియారం పావు తక్కువ తొమ్మిదింటికి పనిచేయడం ఆగిపోయింది. సమయము ఎంతైనదో తెలుసుకొనుటకు ఆ పట్టణ ప్రజలలోని అనేక మంది ఆ గడియారం మీదే ఆధారపడియున్నారు. ఆ గడియారం ఆగిపోయిన ఆ ఉదయమున వ్యాపారము చేసుకొనే స్త్రీలు మరియు పురుషులు గడియారమున్న కిటికీవైపు చూసి పావు తక్కువ తొమ్మిదే కదా అనుకున్నారు.. పాఠశాలకు వెళ్ళే పిల్లలు చూచి బడికి వెళ్ళకుండా అటు ఇటు తిరుగుటకు ఇంకా సమయము ఉందనుకొని ఆశ్చర్యపోయారు. బంగారు వస్తువుల దుకాణములోని గడియారం ఆగిపోవుట వలన ఆ ఉదయమున అనేకమంది వారి పనులకు హాజరు కావడం ఆలస్యమయ్యారు" సి.ఎల్ పేడన్ దేవుని యొక్క నిమిషాలు "నాష్‌విల్లి, టిఎన్, సదరన్ పబ్లిషింగ్ అసోసియేషన్, 1965) పుట 244.

పురాతన ఇశ్రాయేలు యొక్క వైఫల్యం కూడా అట్టి రీతిలోనే దాని ప్రభావమును చూపించింది. దేవుడు "ఇశ్రాయేలును అన్యజనుల మధ్య ఉంచెను" దాని చుట్టూ రాజ్యములున్నవి (యెహె 5:5) ఇశ్రాయేలు ఉంచబడిన స్థలము ఒక కీలకమైన ప్రాంతము. అది మూడు ఖండములను కలుపుచున్నది. (ఆఫ్రికా, ఐరోపా, ఆసియా) ఇశ్రాయేలు వారు ప్రపంచమునకు ఆధ్యాత్మిక గడియారముగా నియమించబడిరి.

పైన పేర్కొనబడిన బంగారు వస్తువుల దుకాణములోని గడియారము ఆగిపోయినట్లు ఇశ్రాయేలు కూడా అదే రీతిలో ఆగిపోయినట్లు కనిపించారు. నేటివలెనే ఆనాడు కూడా వారు పూర్తి వైఫల్యము చెందలేదు. వారిలోనే వారి మధ్యనే దేవునికి విధేయులైన కొందరు ఇశ్రాయేలీయులు శేషించబడినవారుగా ఉన్నారు. ప్రతి కాలములోను దేవుని యొక్క నిజమైన ఇశ్రాయేలీయులుగా గుర్తింపబడినవారు? వారి కర్తవ్యమును నెరవేర్చిన వారు ఉన్నారు. మన ఈ కాలములో కూడా ఉన్నారు.

**ఈ వారం పాఠంలోని ముఖ్యాంశములు :**

ఇశ్రాయేలుకు ప్రభువైన దేవుడు చేసిన నిబంధన వాగ్దానములు ఏమిటి? వాగ్దానముతో పాటు వచ్చిన షరతులేమిటి? ఆ వాగ్దానాలకు ఇశ్రాయేలు ఏవిధముగా కట్టుబడియున్నారు?

వారు అవిధేయత చూపించినపుడు వారికేమి సంభవించినది?

– మే 8, సబ్బాతుదినమున ఈ వారము యొక్క పాఠమును అధ్యయనము చేయుటకు సిద్ధపడండి.

**ఆదివారం** **మే 2**

## సమస్త జనులకంటె ఎక్కువగా

"నీవు నీ దేవుడైన యెహోవాకు ప్రతిష్ఠితజనము, నీ దేవుడైన యెహోవా భూమి మీదనున్న సమస్త జనములకంటె నిన్ను ఎక్కువగా నిన్ను తనకు స్వకీయ జనముగా ఏర్పరచుకొనెను" (ద్వితియో 7:6).

హెబ్రీ ప్రజలను ప్రత్యేకమైన జనముగాను భూమి మీద ఆయనకు ప్రతినిధులుగా ప్రభువైన దేవుడు ఏర్పాటు చేసుకొనుటలో ఎటువంటి సందేహములేదు. పై వాక్యములో వాడబడిన "ప్రత్యేకమైన" అనే పదము 'సెగుల్లా' అనే హీబ్రూ పదము నుండి వచ్చినది. అనగా "విలువైన ఆస్థి" లేక "విశేషమైన సంపద" అని అర్ధము నిస్తున్నది. ఆ విధముగా వారిని ఎన్నిక చేయడమన్నది పూర్తిగా దేవుని కార్యమైయున్నది మరియు ఆయన కృప ఆవిధముగా వెల్లడిచేయబడెను. ప్రజలకు ఆ కృపను పొందుటకు ఏమాత్రము యోగ్యతలేదు. వారిలో ఉండే అవకాశము కూడా లేకపోవచ్చును. కారణమేమిటంటే అనర్హులు పొందినప్పుడే అది కృప అనబడుతుంది. వారు కృపను పొందియున్నారు కాబట్టి వారు అనర్హులని అనుకొనవచ్చును.

**యెహెజ్కేలు 16:8 చదువుడి. ఇశ్రాయేలును దేవుడు ఎన్నిక చేయడమును గూర్చి వివరించుటకు ఇది ఎట్లు సహాయపడుతుంది?**

యెహ్వె (యెహోవా) ద్వారా ఇశ్రాయేలు ఎందుకు ఎన్నుకొనబడెను? ఆ విషయము తెలుసుకొనలేనిది. ఒక గొప్ప సంస్కృతిగాని, పేరు ప్రతిష్టలు గాని లేని ఒక చిన్న దేశమది. దేవునిచేత ఎన్నిక చేయబడుటకు కొన్ని ప్రత్యేక లక్షణాలు కూడా లేవు. దేవుడొక్కడే ఆ దేశాన్ని ఎన్నిక చేయుటకు కారకుడు. ఆ దేశాన్ని ఎన్నుకొనుట దైవ ప్రేమలోని మర్మములు దాగియున్నవి. దాని పితరులకు (తండ్రియైన అబ్రాము)కు ఆయన చేసిన వాగ్దానము యొక్క నెరవేర్పు ఆదేశాన్ని ఎన్నిక చేయుట ద్వారా నెరవేరింది. ఆ ప్రజలను ఐగుప్తు బానిసత్వము నుండి విడుదల చేయుట యెహ్వె యొక్క శక్తి ప్రదర్శింపబడింది. ఈ సత్యములన్నింటిని ఆ దేశ ప్రజలు జ్ఞాపకము చేసుకొనినచో వారు ఒక పరిశుద్ధ జనముగా మరియు దేవుని సొత్తుగా ఎదుగుటకు సహాయపడును. అట్టి ఘనమైన ఖ్యాతిని వారు వదులుకుంటే అది చాలా గర్హనీయమైన చర్యగా భావించబడును" జె ఎ థామ్సన్ ద్వితియోపదేశ కాండము, లండన్, ఇంటర్ యూనివర్సిటి ప్రెస్, 1974, పుటలు 130,131.

దేవుని ప్రణాళిక ప్రకారము ఇశ్రాయేలీయుల రాజులైన యాజకవంశమునకు చెందిన వారైయున్నారు. పాపముతో నిండియున్న ఈ లోకములో వారు నీతి విషయమై, ఆధ్యాత్మిక విషయమై రాజులై యుండి పాప రాజ్యమును స్వాధీనపర్చుకొని దేవుని రాజ్య స్థాపనకు ప్రయాసపడాలి. యాజకులుగా వారు ప్రార్ధనలోను, స్తుతి చెల్లించుటలోను, సేవ చేయుటలోను ప్రభువునకు సమీపముగా చేరవలసియున్నారు. దేవునికి మరియు విగ్రహారాధికులకును

మధ్యవర్తులుగా వారు ఉపాధ్యాయులుగాను, బోధకులుగాను, ప్రవక్తలుగాను సేవ చేయవలసియున్నారు. వారి యొక్క పరిశుద్ధ జీవిత విధానము ద్వారా పరలోకము యొక్క నిజమైన మతమునకు ప్రతినిధులుగా ఉండాలి.

**భూమి మీద 'సమస్త జనులకంటె ఎక్కువగ' అనే మాటలను గూర్చి ఆలోచించుడి. వినయమును గూర్చి మాట్లాడుతూ గర్వము వలన కలుగు ప్రమాదాలను గూర్చి హెచ్చరించుటలో ఆ వాక్యము యొక్క అర్థము ఏమిటి? ఏయే విషయాలలో ప్రజలు ఇతర ప్రజలకంటె ఎక్కువగా ఉండాలి? ఆ భావమును మన సంఘమునకు కూడా వర్తింప చేసుకోవాలా? అది నిజమైతే, ఏవిధముగా?**

సోమవారం మే 3

**భూమి వ్యవహారము (ఆది 35:12)**

దేవుని ప్రజలైన ఇశ్రాయేలుకు ఒక దేశమును అనుగ్రహిస్తానని మొదటగా అబ్రహాముకు వాగ్దానము చేయబడెను. అటు తరువాత అదే వాగ్దానమును ఇస్సాకు, యాకోబులకు తిరిగి చేసెను. యోసేపు మరణించకపూర్వము, మరణ సమయము ఆసన్నమవుచుండగా ఆ వాగ్దానమును మరొకసారి చేసెను (ఆది 50:24). దేవుడు అబ్రహామునకు వాగ్దానము చేయబడిన దేశమును అతని సంతానము 400 సం॥రాల తరువాత స్వాధీనపర్చుకుంటారని చెప్పెను (ఆది 15:13,16) ఆ వాగ్దానము యొక్క నెరవేర్పు మోషే మరియు యెహోషువ దినములలో నెరవేరడం ఆరంభమయ్యింది "ఇదిగో ఆ దేశమును మీకు అప్పగించితిని, మీరు వెళ్ళి స్వాధీనపర్చుకొనుడి" (ద్వితియో 1:8).

**ద్వితియో 28:1,15 చదువుడి. ఈ మాటలలో దాగియున్నదేమిటి? క్లుప్తముగా చెప్పాలంటే నిబంధనలో భాగముగ ఇశ్రాయేలుకు ఆ దేశమును అప్పగించనైయున్నాడు. అందులో ఇశ్రాయేలుకున్న విధులు ఏమిటి?**

దేవుని చిత్తమును అనుసరించి నడుచుకొనిన యెడల ఇశ్రాయేలు పొందబోయే దీవెనలను గురించి ద్వితియో 28 మొదటి భాగములో పేర్కొనబడెను. వారు దేవునికి వ్యతిరేకముగా నడుచుకొనిన యెడల వారికి సంక్రమించే శాపములను గూర్చి అదే అధ్యాయము రెండవ భాగములో వివరించబడెను. ఈ శాపములన్నియు పాపము చేయుట ద్వారా అది తీసుకొని వచ్చే సొంత కీడుకు సంబంధించిన ఫలితాల రూపములో ఉంటాయి. ఏలాగనగా తన శరీరేచ్ఛలను బట్టి విత్తువాడు తన శరీరమునుండి క్షయమను పంట కోయును (గలతీ 6:8) "నీటిని ప్రవహించకుండా ఆపని యెడల దానంతటది ఒక సమానముగల మట్టం చేరే వరకు ప్రవహించి ఆగిపోతుంది. ఒక గడియారము పని చేయగలిగే వరకు పని చేసి తరువాత దానంతటదే ఆగిపోతుంది. ఒక చెట్టును ఎదగనిస్తూ ఉంటే అది తన ఫలములను ఫలియిస్తూ ఉంటుంది. ఆ విధముగానే పాపము ఒక మట్టము చేరే వరకు వెదుకుతూ ఉంటుంది. ఏమి చేయాలో దానిని చేయుటకు పరుగెడుతూ ఉ ంటుంది. దాని ఫలము పరిపక్వమయ్యే వరకు ఎదుగుతూ ఉంటుంది. అయినప్పటికి వాటి

అంతము మరణమే" (రోమా 6:21) బోధకుని వేదిక వ్యాఖ్యానము, ద్వితియోపదేశ కాండము, హెచ్‌డి ఎమ్ స్పెన్స్ మరియు సోసెఫ్ ఎస్ ఎక్సుల్ (హెన్ డ్రిన్ సన్ పబ్లిషర్సు 1985) సంపుటి 3, పుట 439.

ఒక దేశమును మీకు అనుగ్రహిస్తాననే వాగ్దానములు ఒక ప్రక్కన ఉన్న అది షరతులతో కూడుకొనినదై యున్నది. ఆ వాగ్దానములు ఒక నిబంధనలో భాగముగా ఇవ్వబడినవి. వాటిని పొందుటకు ఇశ్రాయేలు తనవంతు నెరవేర్చవలసిన విధులను నెరవేర్చవలసియున్నది. ఆ విధులను ఇశ్రాయేలు నెరవేర్చనప్పుడు ఆ వాగ్దానములు రద్దు చేయబడును. వారు వారి విధులను నిర్వహించే విషయములో అవిధేయత చూపించినయెడల ఆ దేశము వారి యొద్ద నుండి తీసివేయబడుతుంది. దీవెనలు ప్రవహించకుండా నిలిపివేయబడతాయి లేక నిరాకరింపబడతాయి. లేవి 26:27-33. దేవుడు తన మాటలను ఇంత స్పష్టముగా మరియు ప్రత్యక్షముగా మాట్లాడడమును గూర్చి ఊహించుకోవడం మనకు కష్టమైన విషయమే.

**క్రైస్తవులముగా మనకు పరలోకము మరియు నూతన పర్చబడబోవు ఈ భూమిని స్వతంత్రించుకొనెదరు అనే వాగ్దానము చేయబడియున్నది. ఇశ్రాయేలుకు ఈ భూసంబంధమైన దేశమును అనుగ్రహిస్తానని వాగ్దానము చేసినట్లు మనకు కూడా వాగ్దానము చేయబడెను. ఒక్కసారి దానిలో ప్రవేశించినప్పుడు తిరిగి దానిని ఎన్నడు పోగొట్టుకొనలేము (దాని 7:18) అయితే షరతులు వర్తిస్తాయి. వాటిని ఎట్లా అర్థము చేసుకొనగలము?**

మంగళవారం **మే 4**

## ఇశ్రాయేలు మరియు నిబంధన

"అయినను వారు తమ దుష్ట హృదయములో పుట్టు మూర్ఖత చొప్పున నడుచుచు వినకపోయిరి. చెవి యొగ్గినవారు కాకపోయిరి. వారు అనుసరింపవలెనని నేను వారికాజ్ఞాపించిన యీ నిబంధన మాటలన్నిటినసరించి నడువలేదు గనుక నేను ఆ నిబంధనలోని వాటినన్నిటిని వారి మీదికి రప్పించుచున్నాను" (యిర్మియా 11:8). పై వాక్యమును చూడండి. "ఆ నిబంధనలోని వాటినన్నిటిని వారి మీదికి రప్పించుచున్నాను" అని యెహోవా సెలవిచ్చుచున్నాడు. నిబంధన మనకు మేలుకరమైన దానిని అనుగ్రహిస్తుంది అని చెప్పబడినను, అది ఏదో ఒక చెడును గూర్చి కూడా మాట్లాడుచున్నది. అనగా దానికి వేరొక కోణము కూడా ఉందని అది సూచించుచున్నది. ఆ సూచన ఏమిటో నోవహు విషయములో తెలియజేయబడినది. నాశనమునుండి నోవహును కాపాడుటకు దేవుని యొక్క కృపా దీవెనలు సహాయపడినవి. అయితే ఆ నిబంధన దీవెనలను అతను మరియు అతని కుటుంబము పొందుటకు వారు కూడా విధేయత చూపించవలసియున్నది.

**పై వాక్యమును ఆది 6:5తో పోల్చి చూడండి. అది జలప్రళయముకు ముందున్న ప్రపంచమును గూర్చి మాట్లాడుచున్నది. దానికి సమాంతరమైనది ఏమిటి? మన తలంపులను అదుపు చేసుకొనవలసిన విషయమును గూర్చి ఈ వాక్యములు ఏమి చెప్పుచున్నవి?**

ఇశ్రాయేలు దేశ చరిత్ర అంతయు కూడా దేవునికి అదే పనిగా విధేయత చూపించలేకపోవడము తద్వారా దైవ సంబంధమైన తీర్పులు వారి మీదకు రావడం, తరువాత వారు మారుమనసు పొంది తిరిగి కొంత కాలము విధేయత చూపించడం జరుగుతూ

వచ్చింది. కేవలం కొద్ది కాలము పాటు మాత్రమే దావీదు మరియు సొలోమోను పరిపాలన క్రింద వారికి అనుగ్రహించబడిన దేశమంతటిని పరిపాలించారు.

ఇశ్రాయేలు యొక్క మత భ్రష్టత్వమును గూర్చి యిర్మియా గ్రంథములోని ఈ వాక్యాలను చూడుడి. "మరియు ఒకడు తన భార్యను త్యజించగా ఆమె అతని యొద్ద నుండి తొలగిపోయి వేరొక పురుషునిదైన తరువాత అతడు ఆమె యొద్దకు తిరిగి చేరునా? ఆలాగు జరుగు దేశము బహుగా అపవిత్రమగును గదా. అయినను నీవు అనేకులైన విట కాండ్రతో వ్యభిచారము చేసినను నా యొద్దకు తిరిగి రమ్మని యెహోవా సెలవిచ్చుచున్నాడు" (యిర్మియా 3:1).

"అయినను స్త్రీ తన పురుషునికి విశ్వాస ఘాతకురాలగునట్లుగా ఇశ్రాయేలు వంశస్థులారా, నిశ్చయముగా మీరును నాకు విశ్వాసఘాతకులైరి" (యిర్మియా 30:20).

ఈ విషయమై ఒకసారి చర్చకు వచ్చింది. దేవుని నిబంధన ద్వారా ఆయనతో చేసుకొనే ఒప్పందము, ఒకరినొకరు మోసపర్చుకొనుటకు ప్రయత్నించే ఇద్దరు వ్యాపారుల మధ్య ఉండే ఒప్పందము వంటిది కాకూడదని దేవుని ఉద్దేశమైయుంది. ఈ నిబంధన ఎల్లపుడు కావలిలో ఉండాలి తప్ప దానిని మీరుటకు అవకాశము ఉండరాదు. అది వివాహ బంధమువలె పవిత్రము, గంభీరము. అందుచేత దేవుడు భార్యాభర్తల బాంధవ్యమును గూర్చిన సాదృశ్యమును తీసుకున్నాడు.

ఇశ్రాయేలు యొక్క మతభ్రష్టత్వము యొక్క మూలములు అవిధేయతలో లేవు గాని వ్యక్తిగత బాంధవ్యమును ఉంచుకొనకుండా దానికి అంతరాయము కలిగే విధంగా ప్రవర్తించుట సమస్యయై యుంది. ఆ బాంధవ్యానికి అంతరాయము కలుగుటకు అవిధేయతే కారణం. అందుచేతనే వారికి శిక్ష వచ్చింది.

**క్రైస్తవ జీవితములో వ్యక్తిగత బాంధవ్యము అనే విషయమునకు ఎందుకంత ప్రాధాన్యత కలిగింది? దేవునితో మన బాంధవ్యము సరిగా లేనిచో పాపములోను అవిధేయతలో పడే అవకాశముందా? నేను దేవునితో లోతైన బాంధవ్యము ప్రేమ కలిగి యుంటే ఏమి చేయాలి? అని అడిగే వారికి మీ జవాబేమైయుంది?**

**బుధవారం** **మే 5**

**శేషించబడినవారు**

**ఇశ్రాయేలు పదేపదే మత భ్రష్టత్వములో పడిపోతూ ఉన్నను దైవ సంబంధమైన తీర్పులు వచ్చినను, మారు మనస్సు పొందకపోయినను ఈ వాక్యములలో ఎటువంటి నిరీక్షణ కనిపిస్తున్నది?**

యెషయా 4:3 ..........................................................................

మీకా 4:6,7 ..........................................................................

జెఫన్యా 3:12,13 ..........................................................................

పురాతన ఇశ్రాయేలు యెడల దేవునికున్న ప్రణాళిక వారి అవిధేయత వలన చెడిపోయినను అది పూర్తిగా ఎప్పుడూ వ్యర్థము చేయబడలేదు. కలుపు మొక్కలలో కొన్ని పుష్పములు వికసిస్తూనే ఉంటాయి. దేవుడు ఒక అందమైన పూలగుత్తిని తన పక్షమున

చేర్చుకొనునట్లు విశ్వాసులైన శేషించబడిన వారిని గూర్చి అనేకమంది పాతనిబంధన ప్రవక్తలు మాట్లాడియున్నారు. ఆయా దేశములలో దేవుని మహిమను గూర్చి ప్రకటించుటకు ఇశ్రాయేలీయులనందరిని వాడుకొనుటకు దేవుడు వారిని ఏర్పాటు చేసుకున్నట్లు, వారిలో నుండి విశ్వాసులైన శేషించబడిన వారిని కూడా అదే బాధ్యతను నిర్వహించుటకు దేవుడు ఏర్పరచుకొనెను (యెషయా 66:19). ఇతరులు ఈ శేషించబడిన విశ్వాసులతో చేరి సైన్యములకు అధిపతియైన రాజునకు మ్రొక్కుటకై వత్తురని దీని భావమైయున్నది (జెకర్యా 14:16).

అక్కడ పరిస్థితి ఎంతగా చెడిపోయినను దేవునికి ఎల్లప్పుడు కొంతమంది విశ్వాసులైన ప్రజలు ఉన్నారు. దేవుని యొక్క ప్రజలు మతభ్రష్టత్వముతో అనేకులు ఆయనకు దూరమైనపోయినను వారిలో కొందరు ఎన్నిక చేయబడిన ప్రజలు వారు పిలువబడిన పిలుపునకు యోగ్యులుగా నిలిచిపోవుటకు జాగ్రత్తపడేవారు. (2పేతురు 1:10) ఒక దేశముగా ఇశ్రాయేలీయుల యొక్క అపజయములు ఎటువంటివైనప్పటికి వారిలో కొందరు వారి శక్తి కొలది నిబంధనను గైకొనుటకు ప్రయత్నించేవారున్నారు (1రాజులు 19:14-18 ఉదాహరణకు చూడుడి) వారు వారి దేశముతో పాటు శ్రమలను అనుభవించినను అనగా వారి దేశము నుండి వారు బహిష్కరింపబడినను చివరిగా పొందే నిత్య జీవమనే నిబంధన వాగ్దానమును పొందుటకు అర్హులైయుంటారు.

**యోహాను 10:27, 28 చదువుడి. ఇక్కడ యేసు చెప్పుచున్నదేమిటి? పురాతన ఇశ్రాయేలులో ఉన్న మత భ్రష్టత్వమునకు చెందిన పరిస్థితులను ఆయన మాటలను మరియు వాగ్దానములకు వర్తింపజేయండి. ఆ పరిస్థితులలో కూడా విశ్వాసులైన శేషించబడిన జనాంగము ఉందని వివరించుటకు ఈ మాటలు ఎట్లు సహాయపడుచున్నవి?**

-------------------------------------------

-------------------------------------------

**కొన్ని సంవత్సరాల క్రితము ఒక యౌవన స్త్రీ తాను హాజరవుతున్న ప్రాంతీయ సంఘములో ఉన్న కపట ప్రవర్తన మతభ్రష్టత్వము పాపమునుబట్టి నిరుత్సాహము చెంది పూర్తిగా క్రైస్తవ విశ్వాసమును విడనాడింది. ఆ సంఘములో ఉన్న ప్రజలు నిజముగా క్రైస్తవులుకాదని చెప్పి ఆ పరిస్థితిని ఒక సాకుగా చూపించి సమస్తమును విడిచి పెట్టింది. ఆమె చూపిన సాకు ఎందుకు ఆమోదయోగ్యమైనది కాదు? నేడు మనము చదువుచున్న నియమమును ఆధారము చేసుకొని మీ జవాబును ఇవ్వండి?**

**గురువారం** **మే 6**

## ఆధ్యాత్మిక ఇశ్రాయేలు

పురాతన ఇశ్రాయేలు యొక్క అపజయములు మరియు పొరపాట్లు ఎటువంటివైనప్పటికి, ఆయనను సేవించుట కొరకు కొంతమంది విశ్వాసులు ఏర్పాటు చేసుకొనుటలో ఆయన ప్రయత్నమును విరమించలేదు. అంతేకాకుండా ఆయన విశ్వాసులైన యూదులు మరియు అన్యజనాంగముతో కలుపుకొని ఆధ్యాత్మిక ఇశ్రాయేలును సిద్ధము చేయుటకొరకు ఎదురు చూస్తున్నట్లు పాతనిబంధన గ్రంథము చూపిస్తుంది. ఈ ఆధ్యాత్మిక ఇశ్రాయేలు లోకానికి సువార్తను

ప్రకటించే భారము కలిగియుంటుంది. ఆ విషయములో తొలి సంఘము ఆహ్వానింపబడినది.

గలతీ 3:26-29 చదువుడి.

1. గలతి 3:29లో పౌలు ఏ వాగ్దానమును గూర్చి మాట్లాడుచున్నాడు? ..............

..............................................................................

2. ఈ వాగ్దానములకు ఒక వ్యక్తి వారసుడగుటకు ప్రాముఖ్యమైన అంశము ఏమిటి? (గలతి 3:26) ..............................................................................

3. లింగబేధము, జాతీయత మరియు సామాజిక హోదా వంటి వాటిని పౌలు ఎందుకు ప్రోత్సహించలేదు? ..............................................................................

4. క్రీస్తునందు మీరందరు ఏకమైయున్నారు? అనగా అర్ధమేమిటి? ..................

..............................................................................

5. రోమా 4:16, 17 చదువుడి. పౌలు గలతి 3:26-29లో ఏమి చెప్పుచున్నాడో అర్ధము చేసుకొనుటకు ఈ వాక్యాలు ఏవిధముగా సహాపడతాయి?

..............................................................................

..............................................................................

అబ్రాహాము యొక్క కుమారునిగా క్రీస్తు ప్రత్యేకమైన భావము ద్వారా నిబంధన వాగ్దానములకు వారసుడయ్యాడు. బాప్తిస్మము ద్వారా మనము క్రీస్తుతో బంధుత్వము ఏర్పడుతుంది. ఆయన ద్వారా అబ్రాహాముకు చేయబడిన వాగ్దానములను పంచుకొనే హక్కును పొందుతాము. ఆవిధముగా దేవుడు అబ్రాహాముకు చేసిన వాగ్దానములలో క్రీస్తును కనుగొనవచ్చును. లింగబేధము వలనను, జాతీయత వలనను, సామాజిక హోదాను బట్టి కాకుండా ఆయన కృప ద్వారా విశ్వాసమును బట్టి దేవుడు మనకనుగ్రహిస్తాడు.

"అబ్రాహాముకు మరియు అతని సంతతి వారికి కానాను దేశమును మాత్రమే గాక భూమినంతటిని ఒక పదముగా దేవుడు అనుగ్రహించెను. అందునుబట్టి పౌలు ఈ విధముగా చెప్పుచున్నాడు".

"అతడు లోకమునకు వారసుడగునను వాగ్దానము అబ్రాహామునకైనను అతని సంతానమునకైనను ధర్మశాస్త్రమూలముగా కలుగలేదుగాని విశ్వాసమువలననైన నీతిమూలముగానే కలిగెను" (రోమా 4:13). అబ్రాహాముకు చేయబడిన వాగ్దానములు క్రీస్తు ద్వారా నెరవేరబోవుచున్నవని బైబిలు స్పష్టముగా వివరించుచున్నది (1పేతురు 1:4) ప్రవక్తలు, పుట 170. పరిశుద్ధులు శాశ్వతముగా క్రీస్తుతో కూడ జీవించినపుడు ఈ వాగ్దానము అక్షరాలా నెరవేరబోవుచున్నది (దానియేలు 7:27).

**శుక్రవారం** **మే 7**

## అదనపు అధ్యయనం

ఎలెన్ జి వైట్, ప్రవక్తలు మరియు రాజులు నుండి "దేవుని యొక్క ద్రాక్షతోట" పుటలు 15-22. "అన్యజనులకు నిరీక్షణ" పుటలు 367-378 మరియు "ఇశ్రాయేలు యొక్క గృహము" పుటలు 703-721 చదువుడి.

"దేవుడు జాతీయత, వంశము లేక కులము వంటి వాటికి ప్రత్యేక స్థానమును గుర్తించేవాడు కాదు. మానవజాతి యంతటికి ఆయన సృష్టికర్తయైయున్నాడు. సృష్టికార్యము

ద్వారా మానవులందరు ఒకే కుటుంబానికి చెందిన వారు మరియు విమోచనము ద్వారా అందరూ ఒక్కటే. మనుష్యులను విడదీసే ప్రతివిధమైన అడ్డు గోడను తొలగించుటకే ఆలయ ఆవరణములోని ప్రతి విభాగమును లేక గదిని తెరచియుంచుట ద్వారా ప్రతి ఆత్మ దేవుని చెంతకు చేరే ప్రవేశమును కలిగించుటకు క్రీస్తు వచ్చెను. దేవుని యొక్క ప్రేమ ఎంతో విశాలమైనది. ఎంతో లోతైనది, నిండుగా ఉండేది కాబట్టి ప్రతిచోటకు అది చొచ్చుకొని వెళ్ళును. సాతాను యొక్క కుతంత్రాల వలన మోసపోయిన ప్రతి ఒక్కరిని వాటి ప్రభావము నుండి అది వెలుపలకు తీసుకొనివచ్చి వారిని వాగ్దానముతో కూడిన ధనుస్సు చుట్టుముట్టియున్న దేవుని సింహాసనము యొద్దకు చేరుకునేటట్లు సహాయము చేయును. ఒకడు యూదుడని గాని, గ్రీసు దేశస్తుడని గాని బందీగా ఉన్నవాడని గాని లేక స్వతంత్రుడనే తేడా క్రీస్తునందులేదు" –ఎలెన్ జి వైట్, ప్రవక్తలు మరియు రాజులు, పుటలు 369, 370.

1పేతురు 2:9,10 చదివి దానిలో పేతురు సంఘమునకు వర్తింపజేసిన 4 బిరుదులను గుర్తించండి. ఇక్కడ చూపబడిన ఈ బిరుదులు ఎక్కువగా ఇశ్రాయేలుకు చెందినవిగా పాతనిబంధన గ్రంథములోని ఈ క్రింద వాక్యాలు చూపించుచున్నవి. నిర్గమ 19:6; యెషయా 43:20. ప్రతి బిరుదు దేవునితో సంఘము యొక్క బాంధవ్యమును గూర్చి ఏవిషయమును మనస్సుకు హత్తుకునేటట్లు చెప్పుచున్నవి? ఉదా: 'ఏర్పరచుకొనబడిన దేశము' అనే బిరుదు. దేవుడు సంఘమును ఏర్పరచుకొని ఒక ప్రత్యేకమైన భవిష్యత్తును దానికొరకు ఏర్పాటు చేసెననే సత్యమును వివరించుచున్నది.

## చర్చించుకొనుటకు ప్రశ్నలు

1. పురాతన ఇశ్రాయేలులో యాజకులు మెస్సీయాకు సూచనగా జంతువులను బలిగా అర్పించేవారు. రాజులైన యాజకులుగా సభ్యులుగా, సంఘ సభ్యులు ఎటువంటి అర్పణను అర్పిస్తారు? (1పేతురు 2:5 చూడుడి).
2. ఒక పరిశుద్ధ జనాంగముగా ఉండు నిమిత్తము దేవుడు ఇశ్రాయేలును లోకములో నుండి వేరు చేసెను. అది లోకమునకు రక్షణ సత్యములను పంచుకొనవలసియున్నది. నేడు సంఘము విషయములో కూడా అదే నిజము. ప్రపంచానికి సువార్తను ప్రకటిస్తూనే లోకము నుండి వేరుగా ఉండుట ఎట్లు సాధ్యము? ఇశ్రాయేలు మరియు యేసు అనుభవములో ఈ ప్రశ్నకు జవాబు ఇవ్వండి.
3. దేవుడు ఎల్లప్పుడు శేషించిన జనాంగమును పురాతన ఇశ్రాయేలులో కొనసాగించేవాడు. (1రాజులు 19:18) అదే విషయము మన సంఘ కుటుంబములో సాధ్యమేనా?

## పాఠము యొక్క సారాంశము

దేవుని యొక్క నిజమైన ఇశ్రాయేలు అనగా (పిలుపు ముందు మరియు తరువాత) విశ్వాసము కలిగిన ఇశ్రాయేలు ఆధ్యాత్మికముగాను, దేవునితో నిబంధన బాంధవ్యములో జీవించుచున్న వ్యక్తులని అర్థము. అట్టి ప్రజలు ఆయనకు ప్రతినిధులుగా వ్యహరిస్తూ లోకమునకు సువార్తను, కృపను ప్రకటించును.

❖❖❖